# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

| కామారెడ్డి<br>సంపుటి: 1 సంచిక: 3 | ఆదివారం,<br>ఆగస్టు 18, 2024 | పేజీలు: 12<br>వెల: రూ.3/- |
|---|---|---|

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI





# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక
TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 1 సంచిక: 3

ఆదివారం,
ఆగస్టు 18, 2024

పేజీలు: 12
వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI



# తెలంగాణ కెరటం

**TELANGANA KERATAM**

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 1 సంచిక: 3

ఆదివారం,
ఆగస్టు 18, 2024

పేజీలు: 12
వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




# వైద్యురాలిని చంపడం సభ్య సమాజం తలదించుకోవాలి

**- వైద్యురాలి మృతికి నిరసనగా వైద్య సేవలు నిలిపివేసిన వెంకటసాయి హాస్పత్రి వైద్యులు**
**- వైద్యులు చెరుకు దీపాంజలి- శ్రీనివాస్**




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 17: వెస్ట్ బెంగాల్‌లో ట్రైనీ వైద్యురాలిని అత్యాచారం చేసి అత్యంత క్రూరంగా హింసించి హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు, వైద్యులు చెరుకు దీపాంజలి -శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా చేర్యాల లోని తమ వెంకటసాయి హాస్పత్రిలో ఒపి, ఇతర వైద్య సేవలను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి చంపడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. డాక్టర్ హత్యని నార్మల్ సంఘటనలా ట్రీట్ చేస్తున్నారని మండిపడ్డారు. దర్యాప్తుని చూస్తుంటే బాదేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ఎంతో మంది వైద్యులు చనిపోయారని అవేదన వ్యక్తం చేశారు.

తల్లికి కూతురి మొఖం కూడా చూపించలేని పరిస్థితి లేదని వాపోయారు. వైద్యురాలిని చంపిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలను సమాజం ఉపేక్షించకూడదని చెప్పారు. అక్కడ సాక్ష్యాలని కొందరు దుండుగులు తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. ప్రొటెస్ట్ చేసేవారిపై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులని వెంటనే కఠినంగా శిక్షించాలని దీపాంజలి -శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిందితులకు శిక్ష పడే వరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.




## శాంతియుత నిరసన దీక్షకు మద్దతు తెలిపిన శరతన్న...

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 18 పరిగి నియోజకవర్గం,కులకచర్ల మండల కేంద్రంలో బంగ్లదేశ్ లో నెలకొన్న హింసాత్మక పరిస్థితులు, హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని ఖండిస్తూ ఈ రోజు ఆంజనేయస్వామి దేవాలయం నుండి స్వామి వివేకానంద చౌరస్తా వరకు తీసిన నిరసన ర్యాలీకి మద్దతు తెలిపిన లికేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరతన్న...



## బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాలు చేపట్టిన బంద్ అచ్చంపేటలో విజయవంతం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17): బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో శనివారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణ బంద్ విజయవంతంగా ముగిసింది. బంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఈ సందర్భంగా హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు. పట్టణంలోని అంబ గుడి దేవాలయం నుండి పట్టణ ప్రధాన రహదారి వెంట భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందువులకు రక్షణ కల్పించాలని, బంగ్లాదేశ్లో నివసిస్తున్న హిందువులకు ప్రభుత్వం అక్కడ పోలీసులు డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ లో ఏర్పడిన రాజకీయ సంక్షోభం వల్ల జరిగిన దాడుల్లో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని, ఎంతో మందిని నిర్దాక్షిణ్యంగా దాడులు చేసి చంపారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన అచ్చంపేట పట్టణ బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.






## కలెక్టర్ బాదావత్ సంతోష్ కు రాఖీ కట్టిన చిన్నారులు.

– అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17): సోమవారం రక్షాబంధన్ ను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు చిన్నారులు కలెక్టర్ ఛాంబర్ లో రాఖీలు కట్టారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులకు విద్యార్థులు రాఖీలు కట్టారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ చిన్నారులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. బాగా చదువుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని మహిళా సోదరీ మణులందరికీ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హృదయ పూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని కలెక్టర్ అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా సాధికారిత సాధించేందుకు ప్రతి సోదరుడు, మహిళా సోదరీమణులకు చేయూతనందించేందుకు ప్రతి సోదరుడు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఆత్మీయుల మధ్య ఐకమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పండుగ జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి రోహిత్ ఓపిడి, డిఇఓ గోవిందరాజులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు .

## ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు డాక్టర్లు, వైద్య సిబ్బంది ర్యాలీ.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా పధాన ప్రతినిధి ఆగస్టు 17: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పశ్చిమ బెంగాల్లో జూనియర్ డాక్టర్ పై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి ప్రారంభమైన ర్యాలీ సిద్దిపేట చౌరస్తా వరకు నిర్వహించారు. డాక్టర్లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.













## పశ్చిమ బెంగాల్ కలకత్తా లో జూనియర్ వైద్యురాలపై అత్యాచార చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి. ఏబీవీపీ నాయకుల ర్యాలీ. డిమాండ్.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 17: అఖిల భారత విద్యార్థి పరిషత్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా లో ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ పై జరిగిన క్రూరమైన అత్యాచారంకు నిరసనగా నిర్వహించి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శశికాంత్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం ఎంతో బాధాకరంఅలాగే ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు పెరిగిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు. డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితున్ని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ .పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్, నాయకుడు దీక్షిత్, హరి, వంశీ అర్జున్ ,శ్రావణ్, భరత్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

## కోల్కత్తాలో జూనియర్ వైద్యురాలపై అత్యాచార చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో కొల్ కత్తా లోని ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ పై జరిగిన క్రూరమైన అత్యాచారం కు వ్యతిరేకంగా ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం ఎంతో బాధాకరం ,అలాగే ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు పెరిగిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు. డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితున్ని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నాం .పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్, నగర సంయుక్త కార్యదర్శి రాకేష్, నిఖిల్, దుర్గ ,రోహిత్, సిద్దు, రాజు , అమృత, లహరి మరియు విద్యార్థులు పాల్గొనారు.

## మహిళల రక్షణ,చట్టాలు,షీ టీమ్ ల గురించి అవగాహన కార్యక్రమం




తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 17 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి,గజ్వేల్ షీ టీమ్ బృందం,ఏఎస్ఐ శ్రీరాములు మాట్లాడుతూ షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్/ఇవిటీజింగ్/పోక్సో/షీ టీమ్స్/యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని,మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని,చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని,మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు –ఏఎస్ఐ,మహిళా కానిస్టేబుల్ శ్యామల,కానిస్టేబుల్ రాంచంద్రారెడ్డి,మర్కుక్ పోలీస్ సిబ్బంది,స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సన్నపేట లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 17 సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నర్సన్న పేట గ్రామంలో శనివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.నర్సన్నపేట గ్రామానికి చెందిన రాజమైన కళ్యాణి కి 60,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం.వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పేదలకు వరమని,ఈ పథకం పేదలకు చాలా గొప్పగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు,నాయకులు భీమ్ రెడ్డి రాంరెడ్డి,ఊడెం రాంరెడ్డి,గణేష్,హరి,విజయ్,కర్ణాకర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.








## న్యూ విజన్ హై స్కూల్లో రాఖీ పండుగ వేడుకలు



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఆగస్టు 17 : మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో న్యూ విజన్ హై స్కూల్ లో ప్రిన్సిపల్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. సోదరీసోదరుల ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పౌర్ణమి ఈ నెల 19 తేదిన ఉన్న సందర్భంగా శనివారం విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యూ విజన్ స్కూల్ క్లాస్ టీచర్స్ మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు భూముల పంపిణీపై సమగ్ర వివరాలు అందించండి,

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17): పోడు వ్యవసాయం చేసే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖాల మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క లు అధికారులను ఆదేశించారు. పోడు భూముల పంపిణీకి సంబంధించిన సమగ్ర వివరాలను అందించాలని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి శనివారం మంత్రి కొండా సురేఖ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాలలో ఇప్పటివరకు పోడు భూముల పట్టాల కోసం వచ్చిన క్లెయిములు ఎన్ని, వాటిలో ఎంతమందికి ఎన్ని ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశారు, ఇంకను ఎన్ని అర్జీలు పెండింగ్ లో ఉన్నాయి, అందుకు గల కారణాలు ఏమిటి, పట్టాలు పొందిన వారికి భూమి హద్దులు చూపించారా తదితర వివరాలను ఒక్కో జిల్లా వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రంలో పోడు భూములపట్టాల పంపిణీ జరిగినప్పటికీ, ఇంకనూ పలుచోట్ల గిరిజనుల నుండి వినతులు వస్తున్నాయని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోడు భూముల, పట్టాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను నిర్ణీత గడువులోపు పంపించాలని సూచించారు. పోడు భూములపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. పోడు భూములకు సంబంధించి భవిష్యత్తులో మళ్ళీ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే, ఎక్కడ కూడా అటవీ భూముల ఆక్రమణ, చెట్ల నరికివేత జరగకుండా పకడ్బందీగావ్యవహరించాలన్నారు. అడవుల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి అటవీ, సరిహద్దు ప్రాంతాల ప్రజలందరిలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ , ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల పరిధిలో పోడు భూముల్లో సుదీర్ఘ కాలం పాటు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకొని చర్యలు తీసుకుంటామని.మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, లకు ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి తదితరులు పాల్గొన్నారు.























## అర్హులకు పోడు పట్టాల అందించేందుకు పటిష్ట కార్యాచరణ




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17: హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర అటవీ , పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ (సీతక్క) తో కలిసి పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 13 డిసెంబర్ 2005 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా 13 డిసెంబర్ 2005 నాటికి మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణి అర్హులని అధికారులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ ,పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కోండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్ధిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు.మన రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు.ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు,ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, గిరిజనులకు అటవీ శాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జర్గకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి ఆదేశించారు.పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్డు సౌకర్యం, త్రాగు నీరు , ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు.పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిత,జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రజిత, కామారెడ్డి ఆర్ డి ఓ రంగనాథరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి చే జారీ చేయనైనది.



# ఓటర్ల జాబితా సవరణను పక్కాగా చేపట్టాలి

**– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 17): జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ జాబితా సవరణపై దిశానిర్దేశం చేయగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. హేతుబద్ధంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధంకావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్–2025)లో భాగంగా బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) ద్వారా ఇంటింటా జాబితాల పరిశీలన చేపట్టాలన్నారు. ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు 1, తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు చేపడుతున్నట్లు వివరించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆర్డిఓ లను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణను అందించి ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్ఆర్–2025లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు, చేర్పుల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. జాబితా నుంచి మృతుల వివరాల తొలగింపునకు మరణ ధ్రువీకరణ పత్రం లేదా పంచనామా రికార్డులు తప్పనిసరిగా చూపాలని చెప్పారు. ఈ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో తప్పనిసరిగా సమావేశం ఏర్పాటుచేయాలని వివరించారు.ఓటరు జాబితాలో సాంకేతికంగా ఎలాంటి తప్పులు లేకుండా, ఓటరు సవరణ, మార్పులు చేర్పులు వంటివి చేపట్టి ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని అధికారులును ఆదేశించారు. జిల్లాలో గ్రామం, మండలం వారిగా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి ఓటరు లిస్టులో పేర్ల నమోదు, వాటిలో మార్పులు, చేర్పులను చేయాల్సి ఉంటే పక్కాగా నిర్వహించాలని వివరించారు. అలాగే గ్రామాలు, వార్డుల్లో సంబంధిత అధికారులు పర్యవేక్షించిచే సమయంలో ఆయా చోట్ల చనిపోయిన ఓటర్లను గుర్తించి వారి వివరాలను ఓటరు జాబితా నుండి తొలగించాలని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వారం రోజుల గడువు తర్వాత పేర్లను తొలగించాలని, జాబితాలో ఫొటో తప్పుగా నమోదు అయిన వాటిపై చర్యలుతీసుకోవాలని అన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ పై వచ్చే ఆదేశాలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, ఆర్డీవోలు ఎన్నికల సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మౌమిత దెబ్నాత్ రేప్ కేసులో ఉన్న నిందితులను వెంటనే ఉరి తీయాలని




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 19 మర్పల్లి మండలం సిరిపురంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రాణాలు పోసే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేకుండా పోతుందని మహిళా విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వ్యవస్థ న్యాయ వ్యవస్థ మరింత చొరవ తీసుకొని నిందితులకు ఉరి శిక్ష వేయాలని కోరారు. రోజు రోజుకు మహిళల పై అత్యాచారాలు పెరుగున్నాయని ప్రభుత్వం దీని పై మౌనంగా ఉండడం సరికాదని యువజన సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆత్మ రక్షణ విద్యను ప్రతి స్కూల్ లో పిల్లలకు నేర్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు బేగరి నర్సింలు, యెర్రోళ్ళ లక్ష్మణ్, జుంజురు అంతయ్య, రత్నం (సైనికుడు) గోవర్ధన్, మొగులయ్య, జాషువా, రాజు, జోష్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కుమార్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు...

## పోడు భూముల సమస్య గురించి రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్,



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 19 గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని, తన నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం మైల్వార్, ఇస్మాయిల్ పూర్, నీళ్లపల్లి గ్రామాల కర్ణాటక సరిహద్దు ప్రాంతాల సమస్య గురించి మంత్రులకు వివరించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ఈ సంధర్బంగా మంత్రులు స్పందించి, త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి, వీడియో కాన్ఫరెన్స్ నుండే అధికారులను ఆదేశించిన మంత్రులుఈ కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లా కలెక్టర్ లు, అటవీ శాఖ అధికారులు ఉన్నారు...

## బిజెపి పూడూరు మండల అధ్యక్షులు రాఘవేందర్ పై జరిగిన దాడిని ఖండించినబిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 ఈరోజు బిజెపి పూడూరు మండల అధ్యక్షులు రాఘవేందర్ పరామర్శించి దాడికి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందిఅనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూపూడూరు మండలం ఎంకెపల్లి గ్రామానికి చెందిన %బాఎ చీశీ% 99 ప్రభుత్వ భూమిని కొందరు కాంగ్రెస్ నాయకులు ఎక్స సర్వీస్ మెన్ ల (ఆర్మీ ) తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా పాల్పడుతున్నారు దానిని ఖండించి పూడూరు మండల తహసీల్దార్ జిల్లా కలెక్టర్ పిర్యాదు చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఈ దాడికి పాల్పడ్డారు దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలి రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం ఇప్పుడు నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటాం అని అన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, రాము యాదవ్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా కార్యదర్శి అయినపురం యాదయ్య ,జిల్లాఅధికార ప్రతినిధి రవీ

## బదిలీ అయిన పిట్లం మండల వ్యవసాయ అధికారి



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్ట 17 పిట్లం మండల వ్యవసాయ అధికారి కె .కిషన్ సాధారణ బదిలీలో భాగంగా పెద్ద కొడుపగల్ మండలంకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో బిర్కూర్ మండల వ్యవసాయ అధికారి కమల బదిలీపై పిట్లం మండల వ్యవసాయ అధికారిగా నియామకమయ్యారు. గత పది సంవత్సరాలుగా పిట్లం మండల వ్యవసాయ అధికారిగా కిషన్ విధులు నిర్వహించారు. కిషన్ బదిలీపై వెళ్లడంతో మండలంలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మరియు వ్యవసాయ రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆయన చేసిన సేవలకు వారు కృతజ్ఞతలు తెలిపారు..

# నిలిచిపోయిన వైద్య సేవలు



తెలంగాణ కెరటం ఆగస్టు 17 ఆసిఫాబాద్ ( కౌటాల ) : కోల్కత్త లో జూనియర్ వైద్యురాలి పై అత్యాచారానికి నిరసనగా శనివారం నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఒ పి సేవలు నిలిపి వేస్తూ ఐఎంఎ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఐఎంఎ పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలోనీ అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలు నిలిపివేశారు. జిల్లా ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. కోల్ కతా లో జరిగిన ఘటన అత్యంత దారుణమని వైద్యులకు సరైన రక్షణ లేకపోవడం అన్యాయ మని నిందితుల పై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ప్రైవేటు ఆర్ఎంపీ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, మెడికో విద్యార్థులు, అంబులెన్స్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు..


















# మహిళ డాక్టర్ అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి

**– ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.**



స్త్రీలను గౌరవించే దేశమని గొప్పలు చెప్పుకునే భారతదేశంలో నిత్యం మహిళల పై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని కలకత్తలో మహిళ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలకత్తలోని మహిళా డాక్టర్ పై సామూహిక అత్యాచార ఘటన మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు సిగ్గుపడవలసిన విషయమన్నారు.అత్యాచార ఘటన జరిగి 9 రోజులు గడిచినప్పటికీ నేరస్తులందరినీ గుర్తించి శిక్షించడంలో నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నామన్నారు. పాలకవర్గాలు ఘనంగా స్వతంత్ర వేడుకల్లో తమ గురించి డోలు వాయిద్యాలతో గొప్పలు చెప్పుకుంటారు కానీ మహిళలపై దేశవ్యాప్తంగా నిరంతరం అత్యాచారాలు జరగడానికి గల మూల కారణాలను తొలగించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదన్నారు. దేశంలో అనేక ఘటనలు జరుగుతున్నప్పటికీ సమాజం నుంచి తీవ్రమైన చర్చ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు, పోలీసు వర్గాలు కోర్టులు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటున్నాయన్నారు. గత పితృ స్వామిక సంస్కృతికి తోడు నేటి పెట్టుబడుదారి విశృంఖల సంస్కృతి, సాంప్రదాయాలు పురుషాధిపత్య సంస్కృతి మహిళలను ఒక ఆట బొమ్మగా, ఎంటర్ టైనర్ గా చిత్రీకరిస్తున్నారు. ఎక్కడైనా అత్యాచారం జరిగితే రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పొందడానికి గోల చేయడమే కానీ వాటిని మూలం నుంచి నివారించడానికి ఎలాంటి ప్రయత్నాలు లేవన్నారు. రాజకీయ పార్టీలు మహిళలపై మరింత తీవ్రంగా అణచివేత కొనసాగడానికి ,మహిళలను చిన్నచూపు చూడడానికి,అత్యాచారాలు కొనసాగడానికి నేటి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. డాక్టర్ అత్యాచార నిందితులందరిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మహిళల పట్ల అమర్యాదగా అగౌరవంగా, మాట్లాడుతూ అవమానించిన తెరాస ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 ఈరోజు పరిగి బస్టాండ్ కేటీఆర్ ముందు దిష్టిబొమ్మ అసభ్యంగా మాట్లాడిన కేటీఆర్ ను సహించేది లేదు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు...

## కేంద్ర హెూం శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మారుతి కిరణ్ బునిటి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 పూడూరు మండల అధ్యక్షులు రాఘవేందర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి ,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వారిని శంషాబాద్ విమానాశ్రయానికి పిలిపించుకొని దాడికి గల కారణాలనుతెలుసుకున్నారుఅనంతరం ఉన్నత అధికారితో మాట్లాడి మండల అధ్యక్షులు రాఘవేందర్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు సూచించారు అరెస్టు చేయకపోతే నేనే వస్తానని తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , వెంకటయ్య , మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...




## అనాధ అయిన శివకుమార్ ను ఆదుకుంటానన్న శరతన్న..



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 పరిగనియోజకవర్గం,గండీడ్ మండలం, కొంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది సంవత్సరముల శివకుమార్ తండ్రి 6సం.ల క్రితం చనిపోయినారు,శుక్రవారం రాత్రి తల్లి కిందింటి ఆశమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయింది.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు తెలిపి,ఆర్థిక సాయం అందించి,తల్లిదండ్రులను కోల్పోయి అనాధ అయిన బాబును పరామర్శించి తనకు అవసరమయ్యే ఆహారం,విద్య,వైద్యం తాను అందిస్తానని హామి ఇచ్చిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరతన్న... ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

# మందమర్రి పట్టణంలో దోమల ప్రభావంతో విషజ్వరాల వ్యాప్తి



తెలంగాణ కెరటం, ఆగస్టు 17, మందమర్రి షజ్వరాల వ్యాప్తితో సిఐఎస్ఎఫ్ సింగరేణి ఏరియలో రోగానా బారిన పడ్డ స్థానికులు. మందమర్రి పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పట్టణంలో దోమలు విజృంభించడంతో విషజ్వరాల వ్యాప్తి ఎక్కువగా జరిగిందని ముఖ్యంగా సిఐఎస్ఎఫ్ కాలనీ వాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్,సింగరేణి పరిధిలోని కొన్ని ఏరియాలలో కూడా కలుషిత వాతావరణం ఏర్పడి దోమల పెరుగుదలకి దారి తీసిందని,దాని కారణంగా విష జ్వరాలు చాలా వరకు పెరిగిపోయాయని వారు ఆందోళన చెందుతున్నారు.దీని ప్రభావం చిన్న పిల్లలలో,ఆడవారిలో, మరియు మగవారిలో కూడా ఎక్కువగా ప్రభావం చూపెడుతుందని చెబుతున్నారు.వీటి ప్రభావిత ప్రాంతాలలో ఒకటైన సింగరేణి సిఐఎస్ఎఫ్ కాలనీ చాలామంది బాధితులు దోమల బారిన పడి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ ఏరియాలోనే కాకుండా చుట్టు పక్కల ప్రాంతం మొత్తం కలుషితమై పందులు,కుక్కలు,చెత్త చెదారంతో నీరు మొత్తం నిండిపోయి ఇక్కడ దోమల పెరిగిపోవడం వళ్ళ టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ,వంటి వ్యాధులకు దారి తీస్తున్నాయని కాలనీ వాసులు ప్రధాన ఆరోపణగా నిలుస్తున్నారు. విషజ్వరాల వ్యాప్తి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు చాలావరకు విషమించాయి.నీటి లోపం,కలుషిత ఆహారంతో ఈ దోమలు వ్యాప్తి చెంది మలేరియా వ్యాధి వ్యాప్తిని అధికం చేస్తున్నాయి.డెంగ్యూ దోమలు నిలువ ఉన్న నీటిలో పెరిగి చాలా వరకు వ్యాప్తి చెంది ఇవి కుట్టి నప్పుడు వీటి ప్రభావం వలన రోగులు వారి శరీరంలో అధిక ఉష్ణోగ్రతకు గురి కావడం,ఒళ్ళ నొప్పులు,చర్మంపై ఎరుపు రంగుతో దద్దుర్లు రావడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి.టైఫాయిడ్ జ్వరం ఒక బ్యాక్టీరియా కారణంగా వ్యాధి వస్తుంది,సురక్షితంగా లేని నీరు,ఆహారం,కొన్ని తినే పదార్థాలను తీసుకున్నప్పుడు ఆ వైరస్ శరీరంలోకి ప్రవేశించి దీర్ఘకాలం పాటు జ్వరం రావడం,శరీర నొప్పులు,నాలుకకు రుచి లేకపోవడం వంటి లక్షణాలను వ్యాప్తి చేస్తుంది. సంబంధిత అధికారులకు కాలనీవాసుల సూచనలు సింగరేణి,మున్సిపల్ ప్రాంతాలలో ఎక్కువగా కలుషితమై ఉన్న మురుగు నీటి నిల్వలను తొలగించడం, తడిపొడి చెత్తల తో కలుషితమైన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయడం,పలు కాలనీ లలో పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం,నీటి శుద్ధి చర్యలను తీసుకోవడం,వైద్య చికిత్స అందించడం,ఆరోగ్య అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆరోగ్య విభాగం,స్థానిక వైద్యులతో ప్రత్యేక చొరవ చూపడం,ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న సంబంధిత అధికారులు

ఈ విషజ్వరాల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం వంటివి చెయ్యాలని స్థానిక నివాస ప్రజలు సంబంధిత అధికారులకు సూచనలను చేస్తున్నామని కోరుతున్నారు.

## దోమగుండం అడవిని కాపాడాలని వై గీత ఆవేదన




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19 పూడూరు మండల్ దామగుండం అడవిని పరిరక్షించాలని 12 లక్షల చెట్ల కొట్టివేతను విరమించుకోవాలని ప్రజా భవన్ లో ప్రజా సంఘాల తో సమస్యలపై నిర్వహించిన సమావేశంలో దామగుండం సమస్య పైన మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు అన్నింటిని రద్దు చేస్తూ రాడార్ ఏర్పాటును విరమించుకోవాలని మాట్లాడుతున్న పిఓడబ్ల్యూ వికారాబాద్ జిల్లా కన్వీనర్ వై గీత




## వర్షంలో సైతం ట్రెక్కింగ్ చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి19 కర్ణాటక రాష్ట్రం కుంచారం సమీపంలోని ఎత్తిపోతల జలపాతం ప్రాంతంలో, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో ట్రెక్కింగ్ లో పాల్గొన్న, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాండూర్ రమేష్, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఈ కార్యక్రమంలో బంట్వారం మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు మహేష్, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్, నాయకులు లక్ష్మణ్, మల్లేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలిపై ఘాతుకానికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి.

తెలంగాణ కెరటం, ఆగస్టు 17, మందమర్రి కలకత్తాలో ఇటీవల వైద్యురాలని అత్యాచారం చేసి హత్య చేయడం పట్ల వైద్యులు మరియు ఎన్జీవో భువనేశ్వరి ఖండించారు శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు నిరసన వ్యక్తం చేశారు కలకత్తాలో జరిగిన సంఘటన మానవాళికే మచ్చ అని పేర్కొన్నారు విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా డాక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించడమే కాక అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నా ఈ సంఘటనను ప్రతి ఒక్కరు ఖండించాలని సూచించారు దీనిపై స్పందించిన మదర్ తెరిసా పాఠశాల డైరెక్టర్ ఎన్జీవో భువనేశ్వరి మాట్లాడుతూ ఈ వ్యవస్థ బాగుండాలంటే ఒక టీచర్ ఒక డాక్టర్ వల్లనే సాధ్యపడుతుందని అలాంటిది ఒక వైదరానికి రక్షణ లేకపోతే మామూలు మహిళల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సంఘటన జరిగి వారం అవుతున్నప్పటికీ ఇంతవరకు ఎవరు పై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుపడాల్సిన విషయం అని మండిపడ్డారు ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని సంఘటనకు బాధ్యులైన వారిని పట్టుకుని ఉరిశిక్ష విధించాలని ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు నేటి సమాజంలో గౌరవ ప్రధానంగా జీవించే వైద్యుల పట్ల సమాజ సేవ చేస్తున్న వైద్యుల పట్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించ కుంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి పాత భాష్యం చౌరస్తా వరకు ఆమె ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్యాంపు కార్యాలయం పై జరిగిన దాడికి ఖండిస్తూ నారాయణఖేడ్ బిఆర్ఎస్

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 17 ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాయకులు మాట్లాడుతూ ఇటువంటి దాడులు అధికార పార్టీ పేరు చెప్పి చేయటం సమాజసం కాదు ఈ ప్రజాస్వామ్య దేశంలో స్థానిక ముఖ్యమంత్రి ఈ దాడిపై స్పందించక పోవటం వారి పార్టీ నాయకులు కార్యకర్తలను సమర్థిస్తున్నట్టు ఉందని అన్నారు. ఇలా ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేయటం మంచిది కాదని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోవాలి.లేని పక్షాన తీవ్ర పరిణామాలు ఈ సమాజం ఎదుర్కొంటుంది.ఈ సమాజంలో విమర్శకు ప్రతి విమర్శ ఉండాలి కానీ దాడులు చేయటం ఉత్తమమైన మార్గం కాదన్నారు. మాట్లాడిన వారిలో నారాయణఖేడ్ మండల తాజామాజీ జడ్పీటీసీ లక్ష్మి బాయి రవీందర్ నాయక్, ఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి అర్మ్యా నాయక్, కంగ్టి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారాం ముదిరాజ్,బోరంచ గ్రామ తాజామాజీ సర్పంచ్ పండరి ముదిరాజ్,మున్సిపల్ 4వ వార్డ్ బి ఆర్ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్, గీతా పారిశ్రామిక సంఘం తాలూకా డైరెక్టర్ శంకర్ గౌడ్,యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## నిరసనల నుంచి వస్తుండగా బాలికపై అత్యాచారం జరగలేదు: పోలీసులు

కర్ మెడికల్ కాలేజీలో డాక్టర్ హత్యాచారంపై నిరసనలో పాల్గొని తిరిగి వస్తుండగా ఒక బాలికపై అత్యాచారం, హత్య జరిగినట్లు వచ్చిన వార్తలను పోలీసులు ఖండించారు. ఈ మేరకు పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ పోలీసులు మాట్లాడుతూ.. "బుర్ద్వాన్‌లో అలాంటి అత్యాచార ఘటనేమీ జరగలేదు. ఇలాంటి పుకార్లు వ్యాప్తి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. కాగా, బెంగాల్‌లో ఆగస్టు 14న డాక్టర్‌పై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే.

# శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో రక్షా బంధన్ వేడుకలు...

- ప్రపంచాన్నే కుటుంబంగా భావించే గొప్ప సంస్కృతియే భారతీయ సనాతన హిందూ ధర్మం
- అందరూ కలిసి దేశ రక్షణకు దేశాభివృద్ధికి పాటు పడాలి
- ఆల్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి సోమవారం శ్రావణ పూర్ణిమ రక్షా బంధన్ వేడుకలు శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఖ్తల్ ఆల్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , ఆశప్ప ఆర్.ఎం.పి పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి ఆల్ మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ జీవన విధానంలో అక్క తమ్ముళ్లు అన్న చెల్లెల్ల అనుబంధాన్ని సూచించే ప్రత్యేక పండగ రక్షా బంధన్ అని అన్నారు. ప్రపంచాన్ని మొత్తం కుటుంబంగా భావించే గొప్ప సంస్కృతి సనాతన ధర్మంలో మాత్రమే ఉన్నదని అది మనకందరికీ గర్వకారణమని అన్నారు. సమాజంలో విద్వేషాలు తొలగిపోవడానికి రక్షా బంధన్ లాంటి ఉత్సవాలు తోడ్పడాతాయని అందరూ కలిసి కట్టుగా సోదరభావాన్ని కలిగి ఉన్నప్పుడే భారతదేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి సమాజంలో ఆస్తులు,చిన్న చిన్న మనస్పర్ధలతో అన్నదమ్ములు అక్కచెల్లెలు తగాదా పడుతూ విడిపోతున్నారని అలాంటి సంస్కృతిని విడనాడాలని కోరారు. సోదర సోదరి భావం లేనందునే అక్కడక్కడా ఆడపిల్లల పట్ల అమానుష ఘటనలు జరుగుతున్నాయని వాటిని నిలువరించే ప్రయత్నం బాధ్యత ప్రతీ ఒక్కరి మీద ఉన్నదని తెలిపారు. సమాజానికి చక్కటి విద్యార్థులను అందించే శ్రీ సరస్వతీ శిశుమందిరాలను అభినందిస్తున్నామని ఇలాంటి పాఠశాలలను అభివృద్ధి పరచడమే ఒక మంచి సమాజ స్థాపనకు మొదటి సోపానమని తెలిపారు. అనంతరం ప్రబంధకారిని సభ్యులు ఆచార్యులు విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ప్రబంధకారిని సభ్యులు ముఖ్య అతిథులను శాలువచే సత్కరించి పుస్తకాన్ని బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిని సభ్యులు శ్రీ రఘుప్రసన్న భట్ , కొండా విజయ్ కుమార్, ప్రధానాచార్యులు కుర్మయ్యతో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

- మేయర్ దొంతగాని శాంతి ఆధ్వర్యంలో..





కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 17 (తెలంగాణ కెరటం) మునిసిపల్ కార్యలయం నందు మేయర్ దొంతగాని శాంతి ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ.. సమావేశములో పలు అంశాలను చర్చించి తీర్మనించడమైనది తెలిపారు. అందులో భాగంగా నగర పాలక సంస్థ జవహర్ నగర్ పరిధిలో కొన్ని డివిజన్ల యందు సి సి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాల కొరకు 90.00 లక్షలు సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను, జవహర్ నగర్ పరిధిలో చేయు పలు అభివృద్ధి పనులకు పరిశీలన చేయుటకు ఏజెన్సీని నియమించుటకు ఆమోదించడమైనదని తెలిపారు. జవహర్ నగర్ కార్యలయం నందు శానిటేషన్ కు అవసరమగు బ్లీచింగ్ , లైమ్ పౌడర్, సిబ్బందికి వర్షాల దృష్ట్యా రెయిన్ కోట్స్ కొనుగోలు చేసి, వాటి బిల్లుల రూ .07.00 లక్షలు 15వ ఫైనాన్స్ నుండి చెల్లించుటకు ఆమోదించడమైనదని తెలిపారు. నగర పాలక సంస్థ జవహర్ నగర్ పరిధిలో ఓపెన్ లే ఔట్స్ నందు మొక్కలు నాటుటకు గాను 10.00 లక్షలు 15వ ఫైనాన్స్ నుండి చెల్లించుటకు ఆమోదించనైనదని తెలిపారు. జవహర్ నగర్ పరిధిలో చిన్న చిన్న ప్యాచ్ వర్క్ లు చేయుటకు అన్ని డివిజన్లకు డివిజన్ కు 02.00 లక్షలు చొప్పున 28 డివిజన్ల కు 56.00 లక్షలు నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు ఆమోదించడమైనది తెలిపారు. ఈ సమావేశములో మునిసిపల్ కమీషనర్ ఎల్ తాజ్ మోహన్ రెడ్డి, డిప్యూటి మేయర్ ఆర్ ఎస్ శ్రీనివాస్, డి ఇ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు, రెవెన్యూ అధికారి ప్రభాకర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, జల శాఖ అధికారులు, విద్యుత్తు ఏ ఈ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అల్వాల్ సర్కిల్లో ఆగని అక్రమ కట్టడాలు?, బహుళ అంతస్తు నిర్మాణాలపై చర్యలు శూన్యం?

- అల్వాల్ లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నట్టా? లేనట్టా?
- కుర్చీలకే పరిమితమైన బీసీలు?! ఏసీపీలు?!







అల్వాల్ సర్కిల్, ఆగస్టు 17 (తెలంగాణ కెరటం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఇందిరానగర్, కనాజిగూడ, సూర్య నగర్, భూదేవి నగర్ పలు కాలనీలలో బహుళ అంతస్తు కట్టడాలు, అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి.. పరిమిషన్లకు మించి అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లార్లు, బారి షెడ్ల నిర్మాణాలు విచ్చలవిడిగా చేపడుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని అధికారులు ఫ్లోర్ కు ఒక రేటులాగా మాట్లాడుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల చేతు వాటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాలపై పలుమార్లు మున్సిపల్, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి, క్రింది స్థాయి అధికారులకు అనేక మార్లు ఫిర్యాదు చేసిన కూడా.. తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతుల దులుపు కుంటున్నారని వార్తలు వెలువెత్తుతున్నాయి. అనేక పత్రికలలో వరుస కథనాలు వచ్చినా కూడా అధికారులు, మున్సిపల్ కమిషనర్ స్పందించక పోవడంపై ఆంతర్యం ఏమిటని? కాలనీవాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్థాయిని బట్టి అధికారులు ముడుపులు అందాయని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి?. ఈ విధంగా అధికారులు ముడుపులు తీసుకుంటూ? అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం హైడ్రా చట్టం, అక్రమ కట్టడాలపై, పర్మిషన్లు లేని బహుళ అంతస్తు నిర్మాణాలపై కఠినమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినప్పటికీ, అక్రమ నిర్మాణదారులు ఏదెచ్చగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి అక్రమార్కులపై ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది నోటీసులకే పరిమితం



# నారాయణఖేడ్ లో ఆర్ఎంపి,పిఎంపీ మెడికల్ సిబ్బంది ధర్నా

తెలంగాణ కెరటం:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 17) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కోల్ కత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన అమానుష ఘటనపై నారాయణఖేడ్ పట్టణంలో ఆర్ ఎం పి, పి.ఎం.పి మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ చౌక్ లో ఆందోళన చేపట్టారు. వీరికి ఎన్ ఆర్ ఐ గుర్రపు మచ్చేందర్ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఇలాంటి అమానుష ఘటనలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మారుతి, బషీద్ ఉన్నారు



# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- భూమి లేని రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రైతు భరోసా పథకం వర్తింప చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
- ఎం బాల నరసింహ డిమాండ్..




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కేంద్రం లో నారాయణపేట జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం బాల నరసింహ, %జూ×% రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ రేషన్ కార్డు లేకున్నా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాల్సిందేనని ఆయన అన్నారు, గత ప్రభుత్వం చేసిన తబ్బిదాల వలన ధరణి సమస్య అనేది భూ సమస్యలకు నిలయం గా మారిందన్నారు భూ రికార్డులు రెవెన్యూ తప్పిదాల వలన ఆధార్ కార్డు రేషన్ కార్డు, గత ప్రభుత్వం ఇవ్వలేక రేషన్ కార్డు కానీ ఆధార్ కార్డు లింకు చేసుకోకపోవడం జరిగిందని అన్నారు, అందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని , అదేవిధంగా వెంటనే రుణాలు కూడా ఇప్పించే విధంగా ఆదేశాలను జారీ చేయాలనీ, బ్యాంకు అధికారులు రుణమాఫీ విషయంలో ఇబ్బందులకు కూడా గురి చేస్తున్నారన్నారు. బ్యాంకు అధికారులు పూర్తిగా రైతులకు సహకరించే విధంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడత నుంచి మూడో విడత వరకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు లేకున్నా. పరిస్థితుల కారణంగా రెన్యువల్ చేసుకోలేక పోయిన రైతులందరికీ రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని , అట్లాగే రైతులకు రైతు భరోసా కూడా సెప్టెంబర్ నెల లో నే ఇచ్చే విధంగా చూడాలని , అధే విధంగా భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను కూడా వర్తింపచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కి సిపిఐ నేత బాలనర్సింహ విజ్ఞప్తి చేశారు రైతులకు గిట్టుబాటు ధర కూడా కల్పించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు 500 రూపాయల బోనస్ ని ఈ ఖరీఫ్ సీజన్ నుంచే అమలు చేయాలని బాలనర్సింహ వ్లిప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి, సిహెచ్ కొండన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్ , సంతోష్ , వెంకటేష్ , నాగరాజు , నర్సింలు , శివ , సి వెంకటేష్ , ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



తెలంగాణ కెరటం మందమర్రి టౌన్,ఆగస్టు 17 గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు రక్షాబంధాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టి ఒకరి కొకరు మిఠాయిలు తినిపించుకొని తమ సోదర సోదరీమనుల ఆప్యాయతను చాటుకున్నారు. ఈ వేడుకలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రాఖీపండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియపరిచారు. వీరిని పాఠశాల డైరెక్టర్ భరద్వాజ నాయుడు,ఏజీఎం పవన్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్,వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి ఏ.వో కుద్దూస్,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విధ్యార్థులు పాల్లోన్నారు.







# ఆత్మ విశ్వాసం, ధర్మ పరిరక్షణ ద్వారా విశ్వశాంతి

## – బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దుబ్బాకలో రక్షాబంధన్



దుబ్బాక:ఆగస్టు17,(తెలంగాణ కెరటం) ఆత్మవిశ్వాసంతో ధర్మ పరిరక్షణకు పాటుపడినప్పుడే విశ్వశాంతికి పాటుపడిన వారమవుతామని బ్రహ్మకుమారీస్ సిద్దిపేట శాఖ ప్రతినిధి బీకే స్వప్న అన్నారు. రక్షాబంధన్ సందర్భాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగ కార్యక్రమాన్ని దుబ్బాకలో నిర్వహించారు. దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సమీకృత ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో ఈ వేడుకలు నిర్వహించారు. రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ, సనాతన ధర్మ పరిరక్షణకు ఒక భారతీయుడిగా మనమంతా కట్టుబడి ఉండాలన్నారు. చదువు ద్వారా విజ్ఞానం, సంస్కారం, క్రమశిక్షణ అలవడుతాయన్నారు. ఒక ఉన్నత లక్ష్యం కోసం చదువు నేర్చుకోవడానికి విద్యార్థిగా పాఠశాలలో చదువు పూర్తయ్యేంతవరకు తల్లిదండ్రుల సంపాదనపై ఆధారపడటం, సంపాదించే స్థాయికి ఎదిగిన తర్వాత తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత ఉన్నదన్నారు. మరీ ముఖ్యంగా మన దేశ రక్షణ కోసం సరిహద్దుల వెంబడి కాపలా కాస్తున్న సైనికులకు శక్తిని సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే విధంగా మంచి సంకల్పాలను చేయాలని ఆమె సూచించారు. ప్రకృతి పరంగా మానవునికి అవసరమయ్యే వనరులను సద్వినియోగపరుచుకోవడంలో మనకు వివేచన ఉండాలని అన్నారు. శారీరకంగానూ, మానసికంగానూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటమే మహా భాగ్యమని అన్నారు. వాహనాలను డ్రైవర్ ఎలాగైతే నడిపిస్తాడో మానవ శరీరాన్ని ఆత్మ అనే చైతన్య శక్తి నడిపిస్తుందన్నారు. శరీరానికి శక్తినిచ్చేందుకు ప్రకృతి ప్రసాదించిన వనరులు అవసరం కాగా ఆత్మశక్తికి సర్వాత్మల తండ్రి అయిన పరమపిత పరమాత్మ శక్తిని అందిస్తాడన్నారు. పరమాత్మ అందించే దివ్య గుణాలను ధారణ చేయడం, వేళల సత్సంకల్పాలతో మంచిని మాత్రమే స్వీకరించి ఇతరులకు మంచిని మాత్రమే పెంచాలని రక్షాబంధన ఉద్దేశం అన్నారు. శక్తికి చైతన్యానికి ప్రత్యేకంగా తిలకం దిద్దుకోవడం, రక్షను కట్టడం, మిఠాయి తినిపించడం, ఆశీర్వాదాలు ఇవ్వడం ఒకవంతు కాగా, మనలోని అవగుణాలను తొలగించుకునే విధంగా పరమాత్ముని దివ్య శక్తిలో ఆహుతి చేయడం మరో వంతుగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బీకే ఓంకార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూడో మీద జరిగిన అత్యాచారానికి నిరసనగ



తెలంగాణ కెరటం,మందమర్రి టౌన్,ఆగస్టు17 మందమర్రి పట్టణం లో శనివారం అనుభవ వైద్యుల సంఘ సమేక్య. ఆర్.ఎం.పి,పి.ఎం.పి వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.కలకత్తాలో ఒక వైద్యురాలిని దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయడము చాలా ఘోరమైన విషయము దీనిని ఖండిస్తూ ఆర్.ఎం.పి,పి.ఎం.పి వైద్యులు గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఆగస్టు18 ఆదివారం ఒక్కరోజు వైద్య సేవలు నిలిపివేయాలని కోరారు.అనుభవ వైద్యుల సంఘం ఆఫీసు నందు ఒక సమావేశం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేసి వైద్యురాలికి రెండు నిమిషాలు మౌనం పాటించి.పాత బస్టాండ్ నుంచి కోల్బెల్ట్ రోడ్డు మీదుగా అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు పెట్టి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు.శంకరయ్య,పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్,కమిటీ ఉపాధ్యక్షుడు చింతల పోషం. ఉపాధ్యక్షుడు గోనె గోవర్ధన్. ట్రెజర్ ఏ.లక్ష్మణ్,సీనియర్ వైద్యుడు ఆర్. వెంకన్న,గోన సత్యం,మెరుగు మల్లేశం,మెరుగు సత్యం,ముంజం నరసయ్య,వేముల నరసయ్య, నాగభూషణం,గాజుల అశోక్, మతిన్ ఖాన్,తిప్పని శ్రీనివాస్,జోర్రిగల రవి,మందమర్రి పట్టణ వైద్యులు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మార్చాలి

పెద్దపల్లి జిల్లా కేంద్రానికి 22కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరిఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చారిత్రక కట్టడాల పరిరక్షణ అంశంలో కేంద్రంలోని బిజెపి సానుకూలంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే జాతీయ కట్టడాల పరిరక్షణ జాబితాలో రామగిరి ఖిల్లాకు స్థానం లభిస్తుందన్నారు.

# చేర్యాల లో స్వచ్ఛందంగా మెడికల్ షాపుల బంద్




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 17: పశ్చిమ బెంగాల్ లో ట్రైని డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం పట్టణంలోని మెడికల్ షాపులను రెండు గంటల పాటు స్వచ్ఛందంగా బందు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పరమేశ్వర్, సిద్ధిపేట జిల్లా మెడికల్ షాపుల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆకుల రాములు మాట్లాడుతూ ఈ సంఘటన తలదించుకోవాల్సిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల చిరంజీవులు, ఆడెపు చంద్రయ్య, పుర్మా ఆగం రెడ్డి,కౌన్సిలర్లు ముస్త్యాల తార యాదగిరి, తుమ్మలపల్లి లీలాసంజీవులు, దాసరి శ్రీకాంత్,బుడిగే వెంకటేష్, సంతోష్,నీలం వినయ్, గుడ్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై వీడియో కాన్ఫరెన్స్


18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీఈఓ కార్యాలయం నుండి ఓటర్ జాబితా సవరణ 2025పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటరు జాబితా నమోదు ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలన్నారు.

# కదవేరుగు పాఠశాలలో ముందస్తుగా రక్షా బంధన్




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 17: మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ముందస్తుగా రక్షా బంధన్ పండుగను జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రక్షా బంధన్ చేసుకొని నువ్వు నాకు రక్షా నేను నీకు రక్షా మనం దేశానికి రక్షా అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు విద్యార్థులలో సోదర భావాన్ని, ఆప్యాయతలను పెంపోందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంతి కృష్ణ,రమేష్, లింగాచారి, రామకృష్ణ,అరుణ, దిలీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగల బీభత్సం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 17: సాయంత్రం మూడు నుంచి నాలుగు గంటల సమయంలో దేవునిపల్లి పిఎస్ పరిధిలోని గోష్కరాజయ్య కాలనీలో గల ఇంజమూరి రాములు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి అయిన వారి ఇంట్లో ఒక గుర్తు తెలియని దొంగ,మెయిన్ డోర్ల బ్రేక్ చేసి ఇంట్లోకి వెల్లి, బీరువా పగుల కొట్టి సుమారు 6 తులాల బంగారం, వెండి మరియు కొంత నగదు దోచుకెల్లారని ఫిర్యాదు రాగా, నేరస్థలానికి కామారెడ్డి రూరల్ సీఐ రామన్, క్లూస్ టీం, దేవునిపల్లి ఎస్సై రాజు వెళ్లి పరిశీలించడం జరిగింది.

# తుంగభద్ర డ్యామ్.. 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటు విజయవంతం



తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటు ప్రక్రియ విజయవంతమైంది. సాంకేతిక నిపుణుల బృందం విరిగిపోయిన గేటు వద్ద మొత్తం 5 ఎలిమెంట్‌లను అమర్చారు. దీంతో 19వ గేటు నుంచి నీటి వృథాకు అడ్డుకట్ట పడింది. శనివారం సాయంత్రానికి స్టాప్ లాగ్ గేట్ ఏర్పాటు విజయవంతం కావడంతో అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది సంబరాలు చేసుకున్నారు.

# సౌండ్ లౌడ్ స్పీకర్ విరాళం

బెల్లంపల్లి మండలం లోని బుగ్గ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన ట్రస్ట్ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి కి లౌడ్ స్పీకర్ విరాళంగా అందజేశారు. అన్నమనేని సుధాకర్ రావు లక్ష్మీ దంపతులు దేవాలయానికి వచ్చే భక్తులకు ఉపయోగపడే విధంగా చార్జింగ్ లౌడ్ స్పీకర్ను అందజేశారు. వీరి వెంట ట్రస్ట్ సభ్యులు మాసాడి శ్రీరాములు , ముల్కరి బాలకృష్ణ, సుంకరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్సుకి తృటిలో తప్పిన ప్రమాదం

ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు ఊడిపోయిన ఘటన జిల్లాలో చోటుచేసుకుంది. నిర్మల్ డిపో ఆర్టీసీ బస్సు జగిత్యాల నుండి నిర్మల్ వెళ్తుండగా మోరపెల్లి గ్రామ శివారులో వెనుక టైర్లు రెండు ఒక్క సారిగా ఊడిపోయాయి. ఊడిపోయిన రెండు చక్రాలు పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లి పడగా డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపాడు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎలాంటి గాయాలు కాకుండా క్షేమంగా బయట పడ్డారు.













## ఈద్గా కమిటీ అధ్యక్షులుగా 5వ సారి గెలిచిన మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు శాలువాతో సన్మానం



హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి ఆగస్టు 17, శనివారం రోజు జమ్మికుంట పట్టణంలో మహమ్మదీయ ఖురేషి హలీమా కమ్యూనిటీ హాల్లో జరిగిన జమ్మికుంట పట్టణం మధ్య అధ్యక్షుల సభాధ్యక్షులుగా జమ్మికుంట పట్టణం మహమ్మదీయ ఖురేషి మజీద్ అధ్యక్షులు మొహమ్మద్ జాకీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ జామి మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కార్యక్రమానికి హాజరైనప్పుడు జమ్మికుంట రైల్వే గేట్ మస్జిద్ అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన హుజరాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబర్స్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు గా 5 సారీ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు పిలిపించి భారీ ఎత్తున సాల్వాలు పుష్పగుచ్చాలు పూలదండలతో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు సన్మానం చేసి స్వీట్లు తినిపించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్లో ముస్లింలకు సంబంధించిన ఏమైనా సమస్యలు కానీ మసీదులకు సంబంధించిన ముస్లిం కభ్రస్థాన్ స్థానాలకు సంబంధించిన ఈద్గాలకు సంబంధించిన ఏదైనా భూమి విషయాలు గానీ ఏదైనా ఇబ్బందుల్లో ఉన్నాచో నాతో సంప్రదించవచ్చును మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారికి సందర్భంగా హామీ ఇచ్చారు నాకు జమ్మికుంట పట్టణంలో పిలిపించి నాకు ఇంత భారీ ఎత్తున సన్మానం చేసినందుకు మీ అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు కొన్ని సంవత్సరాల నుండి జమ్మికుంట పట్టణంలో ఉన్న మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ మహమ్మద్ జాకీర్ లకు కూడా ఉద్దేశించి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ఉన్న ముస్లింల సమస్యల పరిష్కారం కొరకు కొన్ని సంవత్సరాలుగా మీరు పని చేస్తున్నందుకు మీకు కూడా అభినందనలు తెలియజేస్తూ వారి ఇద్దరినీ కూడా శాలువలతో పుష్ప గుచ్చాలతో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు పెద్దలు మహమ్మద్ దావూద్ మొహమ్మద్ బాగ్దాద్ అబ్దుల్ ఫహీబ్ మహమ్మద్ రియాజ్ మహమ్మద్ ఫరీద్ మహమ్మద్ జాకీర్ మహమ్మద్ అక్బర్ మొహమ్మద్ రషీద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రుణమాఫీ విషయంలో రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేసింది...



తెలంగాణ కెరీటం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఆగస్టు 17 బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి... రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని,దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడలేదని, గోరంత రుణమాఫీ చేసి, నిస్సిగ్గుగా కొండంత ప్రచారం చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం జమ్మికుంటలో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నిర్వహించిన సమావేశంలో రైతు రుణమాఫీ అంశంపై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్-09 నాటికి 40వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేస్తాన్నన్న రేవంత్ రెడ్డి మాట మీద నిలబడలేదన్నారు.'డిసెంబర్-09న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపిండని, . ఆగస్టు-15తేదీ వరకూ 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికలలో ఊదరగొట్టి, 9వేల కోట్లు కోత పెట్టిండన్నారు. రుణమాఫీ విషయంలో ఎవరూ నమ్మడం లేదని ప్రతి ఊరి దేవుడి మీద ప్రమాణాలు చేసిండని. సోనియా మీద ఒట్టు పెట్టినా, దేవుళ్ల మీద ఒట్టు పెట్టినా అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం అనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని ఈ రోజు బట్టబయలు చేసుకున్నడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా..?. రూ. 17,869 కోట్లు మాత్రమే అవుతాయా?. ఈ ఒక్క విషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్ధం అని తేలిపోతున్నదని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని దగా చేశారనన్నది స్పష్టంగా తేలి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి రైతు ద్రోహానికి మాత్రమే కాదు.. దైవ ద్రోహానికి పాల్పడ్డారని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి.. మాట తప్పిన రేవంత్ రెడ్డి చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్మొంటే వెంటనే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని ,అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కట్కూరి అశోక్ రెడ్డి,బండి కోటేశ్వర్,గుర్రం సంతోష్,తూర్పాటి భాస్కర్,బండి సంపత్ రాణా ప్రతాప్, వడిగే రాకేష్,మామిడి విజయ్ అడేపు వినయ్ కుమార్,వెంకటేష్,దేవేందర్,రాము,రాజు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



























Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net